

# కర్నూలు | నంద్యాల
# వార్త

22 మే 2026 శుక్రవారం పేజీలు 4


## స్థానిక సమరం.. ఆసన్నమైంది

**: ఎవ్వరికి భయపడవద్దు**
**: ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తా**
**- మాజీ మంత్రి బుగ్గన**

**డోన్ మే 21 ప్రభాతవార్త :**
స్థానిక సంస్థల సమరం ఆసన్నమైందని ఎప్పుడైనా రావచ్చుని వాటిని ఎదుర్కోవడానికి ప్రతి ఒక్కరు సిద్ధంగా ఉండాలని రాష్ట్ర మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి కార్యకర్తలకు సూచించారు గురువారం వైసీపీ కార్యాలయం నందు ఏర్పాటుచేసిన బి ఎల్ ఏ లు మాజీ కౌన్సిలర్లు పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులతో మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ఒక్కరు విజయం సాధించడానికి కృషి చేయాలని ఎవరికి భయపడవలసిన పనిలేదని ప్రతి ఒక్కరికి అండగా ఉంటారని కార్యకర్తలకు భరోసా ఇచ్చారు అదేవిధంగా స్థానిక సమరంలో విజయం సాధిస్తే 2029 ఎన్నికల నాటికి మరింత గా పార్టీ బలోపేతం చేస్తూ విజయం సాధించడానికి సులభంగా ఉంటుందని సూచించారు కావున ప్రతి ఒక్కరికి న్యాయం జరిగిందని ప్రతి ఒక్క కార్యకర్త సైనికుడిగా పని చేసి విజయానికి తోడ్పాటు అందించడానికి కృషి చేయాలి అన్నారు పార్టీని నమ్ముకున్న ప్రతి ఒక్కరికి న్యాయం చేకూర్చే బాధ్యత తనపై ఉందని నేను చూసుకుంటానని కార్యకర్తలకు హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు ఎంపీపీ రేగటి రాజశేఖర్ రెడ్డి మున్సిపల్ మాజీ చైర్మన్ వైస్ చైర్మన్ జాకీర్ హుస్సేన్ జిల్లా బూత్ కమిటీల కన్వీనర్ ఎద్దుల రాజేంద్రనాథ్ రెడ్డి అన్ని వార్డుల బిఎల్ఎలు మాజీ కౌన్సిలర్లు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు






2లో

## ఉచిత ఇసుకపై.. పటిష్ఠ చర్యలు

**: గనుల రంగ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు**
**- మంత్రి కొల్లు రవీంద్ర**

**కర్నూలు, మే 21, ప్రభాతవార్త :**
రాష్ట్రంలో ఉచిత ఇసుక పాలసీని పటిష్ఠంగా అమలు చేస్తున్నామని, గత రెండేళ్లుగా ప్రజలకు ఇసుక సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నామని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు మరియు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మైనింగ్ మరియు ఎక్సైజ్ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ప్రజలకు ఉపయోగపడే విధంగా పరిపాలన అందిస్తోందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో అపార ఖనిజ సంపద ఉందని, ఈ వనరుల ద్వారా ప్రభుత్వానికి ఆదాయం, ప్రజలకు ఉపాధి కల్పించే దిశగా ప్రభుత్వం

## గనుల అభివృద్ధికి.. ప్రత్యేక చర్యలు

- ఇసుక సరఫరాలో ఇబ్బందులు లేకుండా పనులు
- మైనింగ్ రంగంలో ఉపాధి అవకాశాల పెంపు
- అక్రమ ఇసుక రవాణాపై కఠిన చర్యలు


2లో




**కర్నూలు, మే 21, ప్రభాతవార్త :**
గనుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని, ఇసుక సరఫరాలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు పనిచేయాలని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు మరియు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో మైన్స్ అండ్ జియాలజీ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ఐదేళ్లలో మైనింగ్ రంగానికి సంబంధించి ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఈజ్ ఆఫ్ డూయింగ్ విధానంలో భాగంగా ఈసీ పర్మిషన్లు వంటి అనుమతులను త్వరితగతిన మంజూరు చేసే చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. మైనింగ్ రంగం ద్వారా అధిక ఉపాధి అవకాశాలు కల్పించే అవకాశం ఉన్నందున అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఇసుక వ్యవస్థ గతంలో అస్తవ్యస్తంగా మారడంతో భవన నిర్మాణ రంగం తీవ్రంగా దెబ్బతిన్నదన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఆదాయం కోల్పోయినా ప్రజలకు ఇసుక అందుబాటులో ఉండేలా ఉచిత ఇసుక పాలసీ అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రతి ఏడాది ప్రభుత్వానికి రావాల్సిన

## మంట పుట్టిస్తున్న.. మండుటెండలు..!

- ఇంకా 4 రోజులు ఇదే పరిస్థితి అంటున్న వాతావరణ శాఖ..
- 41 నుండి 43 డిగ్రీల వరకు ఉష్ణోగ్రత..
- గాలిలో తేమ తగ్గడంతో ఉక్కపోత..






ఒకపక్క మండుతున్న ఎండలు,, మరోపక్క తీవ్ర వడగాల్పులతో ప్రజలు విలవిలలాడుతున్నారు.. కొద్ది రోజులుగా జిల్లాలోని పరిసర ప్రాంతాల్లో వాతావరణంలో అనూహ్య మార్పులు చోటుచేసుకున్నాయి.. గత నాలుగు రోజులుగా ఉదయం 8 గంటల నుండే భానుడు తన ప్రతాపం చూపిస్తున్నాడు.. అమాంతం పెరిగిన ఉష్ణోగ్రతలతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు.. దీంతో ప్రజలు పగటిపూట బయటకు రావడానికి భయపడే పరిస్థితులు నెలకున్నాయి..

**కోసిగి, మే 21, ప్రభాతవార్త**
జిల్లాలో ఉదయం 11 గంటలకే ప్రధాన రహదారులన్నీ ఎండ వేడిమికి జనసంచారం లేక నిర్మానుష్యంగా కనిపిస్తున్నాయి.. తీవ్రమైన ఎండలు తాళలేక చాలామంది ప్రజలు ఇళ్లకే పరిమితమవుతున్నారు.. గత నాలుగు రోజులగా 41 డిగ్రాల నుండి 43 డిగ్రీల ఉష్ణోగ్రత నెలకొనడంతో సామాన్య ప్రజల పరిస్థితి వర్ణనాతీతంగా ఉంది..దీంతో చిరు వ్యాపారులు ఎండలకు కకావికల మవుతున్నారు.. పగటి ఉష్ణోగ్రతలు పెరగడంతో రాత్రి 8 గంట వరకు వేడిమి నుండి ఉపశమనం లభించట లేదు.. గాలిలో తేమశాతం తగ్గడంతో ఉక్కపోతతో ప్రజలు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. అకాల వర్షాలతో ఒకరోజు చల్లగా ఉన్న వాతావరణంతో ఉపశమనం పొందిన ప్రజలు నాలుగైదు రోజులుగా వాతావరణం వేడెక్కడంతో అల్లాడుతున్నారు.. అత్యవసరమైతే తప్ప మధ్యాహ్నం వేళల్లో బయటకు రావొద్దని అధికారులు తెలుపుతున్నారు.. కాగా బుధ, గురువారాల్లో 43 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.. మరో వారం రోజుల పాటు జిల్లాలో గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతాయని వాతావరణ నిపుణులు చెప్పుతుండడంతోప్రజలు బెంబెలెత్తుతున్నారు.. ఎండ వేడిమికి బస్సుల్లో, ఆటోలల్లో ప్రయాణాలు చేయడం కష్టతరంగా మారింది.. దీంతో పలువురు తమ ప్రయాణాలు సైతం వాయిదా వేసుకుంటున్నారు.. రోహిణీ కార్తె ప్రవేశించకముందే ఎండలు ఇంత తీవ్రంగా ఉంటే, రోహిణి కార్తెలో మరెంత తీవ్రంగా ఉంటాయోయని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.. వ్యవసాయ పనులు చేసుకునేందుకు కూడా వ్యవసాయదారులు పొలాల వైపు వెళ్లడం మానేశారు.. గతంలో వేసవికాలంలో గ్రామీణ ప్రాంతాల్లో చెట్ల నీడల్లో కూర్చొని సేదతీరే పరిస్థితులు మృగ్యం అయ్యాయి.. విచక్షణారహితంగా చెట్లను నరికి వేయడంతో వాతావరణ సమతుల్యం దెబ్బతిని వాతావారణంలో మార్పులు చేసుకున్నాయి.. ఖాళీ ప్రదేశాల్లో చెట్లను విరివిగా పంచకపోవడం ప్రస్తుత వాతావరణ విపరీత పరిస్థితులకు కారణమని భావిస్తున్నారు.. పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు చెట్లను విరివిరిగా పెంచాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది..

## నేడు పాణ్యం నియోజకవర్గంలో పీజీఆర్ఎస్

**: ఎస్‌బీఐ కాలనీలోని మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో కార్యక్రమం**

**కర్నూలు, మే 21, ప్రభాతవార్త :**
ఈ నెల 22వ తేదీన పాణ్యం నియోజకవర్గ స్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రతి శుక్రవారం నియోజకవర్గ స్థాయి పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగా వచ్చే శుక్రవారం కర్నూలు నగరంలోని ఎస్‌బీఐ కాలనీలో ఉన్న మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో ప్రజల నుంచి వినతులు స్వీకరించనున్నట్లు వెల్లడించారు. 22వ తేదీ ఉదయం 10 గంటల నుంచి కార్యక్రమం ప్రారంభమవుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్, పాణ్యం ఎమ్మెల్యేతో పాటు సంబంధిత శాఖల అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని పేర్కొన్నారు. కల్లూరు, ఓర్వకల్లు మండలాలు అలాగే నగర పరిధిలోని 16 వార్డుల ప్రజలు తమ సమస్యలను ఈ వేదిక ద్వారా తెలియజేసుకోవచ్చని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## భూసేకరణ ప్రక్రియ వేగవంతం

**: రైతుల సమ్మతితో నష్టపరిహారము ప్రతిపాదనలకు అమోదం**

**నంద్యాల, మే21, ప్రభాతవార్తప్రతినిధి :**
పట్టణాల్లో మౌలిక వసతుల అబివృద్ధి పారిశుద్య వ్యవస్థ బలోపేతానికి ప్రభుత్వం ప్రాదాన్యతనిస్తూ సివరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్స్ నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ ప్రక్రియునే వేగవంతముగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టరు రాజకుమారి సంబందిత అదికారులను అదేశించారు. గురువారము కలెక్టరు చాంబరులో సివరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ల నిర్మాణాం కొరకు నందికోట్కూరు అత్మకూరు మున్సుపాల్టి అదికారులతో కలెక్టరు సమీక్షించారు. జిల్లా రెవెన్యు అదికారిర రామునాయక్ ,నందికోట్కూరు ,అత్మకూరు మండల తహాశీలుదార్లు సంబందిత అదికారులు పాల్గొన్నారు. ఈసందర్బముగా అమె మాట్లాడుతూ నందికోట్కూరు ,అత్మకూరు మున్సుపాల్టిల్లో సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్స్ నిర్మాణానికి అవసరమైన భూ సేకరనణ ప్రక్రియను వేగవంతముగా పూర్తి చేయాలని అదేశించారు. నందికోట్కూరు మున్సుపాల్టి పరిదిలో నిసర్వే నెంబ్రరు 704లో ఉన్న రెండు ఎకరాల భూమికి సంబందిత రైతు సమ్మతి తెలిపినందున తదుపరి అమోద ప్రక్రియకు పంపేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టరు అదేశించారు. అలాగే అత్మకూరు మున్సుపాల్టి పరిదిలో ని సర్వేనెంబరు 759లో సుమారు 1.50 ఎకరాల భూమికి సంబందించి రైతుతో సావదానముగా చర్చించి సంబందిత ప్రక్రియను రెండు రోజుల్లో పూర్తి చేయాలని కలెక్టరు సూచించారు .పట్టణాల్లో శాశ్వత పారిశుద్య నిర్వహణ కాలుష్య నియంత్రణ మరియు ప్రజారోగ్య పరిరక్షణ దృష్ట్యా ఎస్‌టిపి నిర్మాణాలు అత్యంత కీలకమని ఇందుకు అవరమైన భూసేకరణ ప్రక్రియనుపారదర్శకముగా రైతుల సహకారముతో ముందుకు తీసుకుని వెళ్లుతున్నట్లు కలెక్టరు పేర్కొన్నారు.



## పరిశుభ్రత పనులు.. వేగవంతం చేయాలి



**నంద్యాల, మే 21,ప్రభాతవార్తప్రతినిధి**
నంద్యాలజిల్లాలోని నంద్యాల, అల్లగడ్డ, అత్మకూరునందికోట్కూరు,డోన్ బేతంచెరలన మున్సిపాల్టిల పరిదిలో పరిశుభ్రతను మరింత మెరుగు పర్చేందుకు నాలగువారాల ప్రత్యేక కార్యచరణ ప్రణాళిను కట్టుదిట్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టరు రాజ కుమారి అదేశించారు. గురువారము అమరావతి సచివాయలం నుంచి మున్సిపల్ అడ్మినిస్టేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీ సురేస కుమారు విజిబుల్ క్లిన్‌లినెస్ కార్యక్రమంపై అన్ని జిల్లా కలెక్టర్లు మున్సుపల్ కమీషనర్లు తో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్సు అనంతరము జిల్లా కలెక్టరు మాట్లాడుతూ అన్ని మున్సుపల్ పట్టణాల్లో వచ్చే నాలుగు వారాల్లో విజిబుల్ క్లీన్‌లినెస్ లక్ష్యాన్ని సాదించే విదంగా ప్రతేనంయక చర్యలుచేపట్టాలనా మున్సుపల్ అదికారులనఅదేశించారు. మొదటి వారములో బస్టాండురైల్వే స్టేషన్‌లు మార్కెట్ ప్రాంతాలు వాణిజ్య సముదాయాలు వంటి ప్రజా రద్దీ ప్రదేవాల్లో పాన్ గుట్కా ఉమ్మివేతలు వల్ల ఏర్పడిన ఎరుపు మచ్చలు బహిరంగ మూత్రవిసర్జన ప్రాంతాల్లో కనిపించే పసుపు మచ్చయలను గుర్తించి పూర్లిస్థాయాఇలో శుభ్రపరచాలని తెలిపారు. రోడ్లను పూర్తిగాశుభ్రం చేయడముతో పాటు డివైండర్లు కర్బ్‌లైనులు పుట్‌పాత్‌లకు పెయింటింగ్ చేపట్టాని స్పీడుబ్రేకర్లను మరమ్మత్తులుచేసి తెల్లటి గుర్తులు వేయాలనిఅదేశించారు. రహదారుల ఇరువైపుల సైడ్ మార్కింగ్ పనులు కూడా పూర్తి చేయాలని పేర్కొన్నారు. రెండవ వారంలో అన్ని రకాల డ్రైనేజి కాలువలను పూర్తిగా శుభ్రపరిచి మురుగునీటి నిల్వలు లేకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. డ్రైయిన్ల శుభ్రతపై ప్రత్యేక మానిటరింగ్ నిర్వహించాలని తెలిపారు. మూడవ వారము వానిజ్య సముదాయాలు హోటళ్ల మార్కెట్లు రైతుబజార్లలో ఎక్కువ మొత్తంలో చెత్త ఉత్పత్తి చేసే బల్క్ వేస్టు జనరేటర్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలరని అదేశించారు. వ్యారస్తులు రోడ్లపై చెత్త వేయకుండా ప్రత్యేక చెత్త సేకరణ వ్యవస్థను ఏర్పాటు చేయాలని ప్లాస్టిక్ వినియోగాన్నిప తగ్గించేలా అవగాహణ కల్పించాలనితెలిపారుఅన్ సైట్ కంపోపస్టింగ్ బయోడైజెస్టర్ ప్లాంట్ల వినియోగంపై కమర్శిల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్‌కు అడ్వైజరీ నోట్లు జారీ చేయాలఎని పేర్కొన్నారు. నాల్గువ వారం లో అన్ని పబ్లిక్ టాయిలెట్లను పరిశుభ్రంగా తీర్చిదిదద్దంతో పాటు పాత చెత్త నిల్వ కేంద్రాలు గార్బేజ్ వల్నరబుల్ పాయింట్లు ఖాళీ స్థలాలను పూర్తిగా శుభ్రపరచాలని అదేశించారు. ప్రభుత్వం ప్రవేటు స్థలాల్లో చెత్త పేరుకుపోకుండా కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.

## అటవీ విస్తీర్ణం.. పెంపు లక్ష్యం..!

**: స్వర్ణాంధ్ర విజన్ 2047 జిల్లాలో 45 లక్షల మొక్కల నాటకం లక్ష్యం**



**కర్నూలు, మే 21, ప్రభాతవార్త :**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ‘స్వర్ణాంధ్ర విజన్ 2047’లో భాగంగా కర్నూలు జిల్లాలో 50 శాతం అటవీ విస్తీర్ణం సాధించే దిశగా ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి తెలిపారు. జూన్ 5న నిర్వహించనున్న ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాలో భారీ స్థాయిలో మొక్కల నాటకానికి చేపట్టిన సన్నద్ధతపై కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం జిల్లాలో కేవలం 6 శాతం అటవీ విస్తీర్ణం మాత్రమే ఉందని తెలిపారు. ప్రతి సంవత్సరం పెద్ద ఎత్తున మొక్కలు నాటుతూ వాటిని సంరక్షిస్తే 2047 నాటికి 50 శాతం అటవీ విస్తీర్ణ లక్ష్యాన్ని చేరుకోవచ్చన్నారు. ఈ ఏడాది జిల్లాలో మొత్తం 45 లక్షల మొక్కలు నాటేందుకు కార్యాచరణ రూపొందించినట్లు తెలిపారు. శాఖల వారీగా లక్ష్యాలను నిర్ణయించినట్లు వెల్లడించారు. అటవీ శాఖకు 1.8 లక్షల మొక్కలు, డి.ఆర్.డి.ఎ మరియు మెప్మా శాఖలకు 20 లక్షల మొక్కలు, విద్యాశాఖకు 2 లక్షల మొక్కలు, అన్ని మున్సిపాలిటీలకు కలిపి లక్ష మొక్కలు, డ్వామాకు 5 లక్షల మొక్కలు, ఉద్యానవన శాఖకు 5 లక్షల మొక్కలు, ఐసీడీఎస్‌కు 5 వేల మొక్కలు, జాతీయ రహదారులకు లక్ష మొక్కలు, పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖకు 5 లక్షల మొక్కలు, ఆర్ అండ్ బి శాఖకు లక్ష మొక్కలు, ఇతర అనుబంధ శాఖలకు 3.12 లక్షల మొక్కల నాటకం లక్ష్యంగా నిర్దేశించినట్లు పేర్కొన్నారు. విద్యాశాఖ, కర్నూలు, ఆదోని, ఎమ్మిగనూరు మున్సిపాలిటీలు, ఉద్యాన శాఖ, నేషనల్ హైవే, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, ఇరిగేషన్, హౌసింగ్, బీసీ వెల్ఫేర్, సోషల్ వెల్ఫేర్, ఆర్టీసీ, వైద్య ఆరోగ్య శాఖ, డ్వామా, డి.ఆర్.డి.ఎ తదితర శాఖలు ఇంకా కార్యాచరణ ప్రణాళికలు పంపలేదని, రెండు రోజుల్లోపు పంపాలని సూచించారు. మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణకు కూడా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో ఇంచార్జి డీఎఫ్ఓ నాగమల్లేశ్వరి, హౌసింగ్ పీడీ చిరంజీవి, పంచాయతీరాజ్ ఎస్ఈ ప్రభాకర్ రెడ్డి, డ్వామా పీడీ నరసింహా రెడ్డి, డి.ఆర్.డి.ఎ పీడీ రమణ రెడ్డి, సీపీవో భారతి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సునీత, కర్నూలు అదనపు మున్సిపల్ కమిషనర్ కృష్ణ, ఉద్యాన శాఖ అధికారి రాజాకృష్ణ రెడ్డి, ఐసీడీఎస్ పీడీ విజయ, బీసీ వెల్ఫేర్ అధికారి ప్రసున్న, డీపీవో భాస్కర్, పరిశ్రమల శాఖ డిప్యూటీ డైరెక్టర్ జవహర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## రీసర్వే ప్రక్రియ.. పారదర్శకం

**: నందవరం గ్రామంలో గ్రౌండ్ ట్రూతింగ్ పనులను పరిశీలించిన జాయింట్ కలెక్టర్**



**కర్నూలు, మే 21, ప్రభాతవార్త :**
రీసర్వే ప్రక్రియను పకడ్బందీగా, పూర్తి పారదర్శకతతో పూర్తి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ అధికారులను ఆదేశించారు. గురువారం నందవరం మండలం నందవరం గ్రామంలో కొనసాగుతున్న భూ రీసర్వే గ్రౌండ్ ట్రూతింగ్ పనులను జాయింట్ కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలోని వ్యవసాయ భూములను సందర్శించి సర్వే ప్రక్రియను ప్రత్యక్షంగా తనిఖీ చేశారు. భూ సరిహద్దుల నిర్ధారణ, ఫీల్డ్ మ్యాపింగ్, రికార్డుల పరిశీలన తదితర అంశాలపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. రైతులతో నేరుగా మాట్లాడి, సర్వే సందర్భంగా ఎదురవుతున్న సమస్యలు, సందేహాలను తెలుసుకుని వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న రీసర్వే కార్యక్రమం రైతులకు భూసంబంధిత వివాదాలు లేకుండా స్పష్టమైన హక్కులు కల్పించడమే లక్ష్యమని జాయింట్ కలెక్టర్ తెలిపారు. సర్వే ప్రక్రియను పూర్తి పారదర్శకతతో, ఖచ్చితత్వంతో నిర్వహించాలని ఆదేశించారు. గ్రౌండ్ ట్రూతింగ్ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా ప్రతి వివరాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని, రైతుల సమక్షంలోనే భూ సరిహద్దులను నిర్ధారించాలని సర్వే బృందానికి సూచించారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ వారి అభ్యంతరాలను వెంటనే నమోదు చేసి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రీసర్వే పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి భూ రికార్డులను ఆధునీకరించే దిశగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ అబ్దుల్ వహాబ్, ఉప తహశీల్దార్ మహేష్, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ శ్రీనివాస రాజు, రెవెన్యూ సర్వే అధికారులు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## హోం గార్డ్స్ కుటుంబాలకు...

**: రూ.4 లక్షల ఆర్థిక సహాయం చెక్కుల పంపిణీ**

2లో




# వీఆర్వోపై దాడి చేసిన బత్తిని కుబేర్‌నాథ్‌ను అరెస్టు చేయాలి..

– ధర్నాకు దిగిన వాల్మీకి సంఘం నాయకులు



**ఆదోనిటౌన్, మే 21, ప్రభాతవార్త;** వీఆర్వో బి.టి. సురేష్‌ను కిడ్నాప్ చేసి దాడి చేసిన బత్తిన కుబేర్‌నాథ్‌ను పోలీసులు అరెస్టు చేసి శిక్షించాలని ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్, వాల్మీకి సంఘం నాయకులు దేవా, తిమ్మప్ప, బంకముని, సాయి, వీరేష్, రాంభీంనాయుడు, వెంకన్న, మల్లి, మహాదేవలు డిమాండ్ చేశారు. గురువారం వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో ఆదోని పట్టణంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. ర్యాలీగా సబ్‌కలెక్టర్ కార్యాలయానికి చేరుకుని నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నాలుగు రోజుల క్రితం



ఎన్‌ఈబీఎల్ ఫ్యాక్టరీలో వీఆర్వో బీటీ సురేష్‌ను బంధించి తాను ఇచ్చిన అప్పు తిరిగి ఇవ్వాలని, వైట్ పేపర్‌పై సంతకం చేయించుకుంటూ బత్తిని కుబేర్‌నాథ్ దాడి చేస్తూ గాయపరచడం దారుణమన్నారు. ప్రభుత్వ ఉద్యోగి కిడ్నాప్, దాడి జరగడంపై పోలీసుశాఖ గట్టి చర్యలు తీసుకోవాలన్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలకు పూనుకుంటామని హెచ్చరించారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘం నాయకులు సి.హెచ్.నాగరాజు, అశ్వత్‌నారాయణ, మాజీ కౌన్సిలర్ నాగేంద్ర, దుర్గప్ప, తాయన్న, వీరాంజి, చంద్ర, ఆర్.వి.బాబు, బ్యాంకు మల్లి, సోమలింగ, భరత్, హనుమంతు, ముకప్ప, వీరేష్, పాండవగల్ వెంకటేష్, ఆరేకల్ రాముడు, బిల్లాల రామంజి, బాబులు, స్టోర్ గోపాల్, వెంకటేష్, అంజి, రఘు, సాంబ, రామకృష్ణ, మాజీ కౌన్సిలర్ తాయన్న, శీన, రంగ, మహిళలు, ఆయా గ్రామాల వాల్మీకులు పాల్గొన్నారు.

## గృహ గణన గడువులోగా పూర్తిచేయాలి

– ప్రతి ఇంటిని సందర్శించి పూర్తి వివరాలు నమోదుచేయాలి

– సెన్సస్ డిప్యూటి డైరెక్టర్ దిబాకర్ బరిహా



**కర్నూలు మున్సిపల్, మే 21, ప్రభాతవార్త:** నగరంలో కొనసాగుతున్న గృహ గణన (సెన్సస్) సర్వే ప్రక్రియను నిర్ణీత గడువులోగా పక్కాగా పూర్తిచేయాలని కేంద్ర సెన్సన్ డిప్యూటి డైరెక్టర్ దిబాకర్ బరిహా అధికారులను అదేశించారు. గురువారం ఆయన జిల్లా ఇంచార్జీ ఎన్ దిపక్ భరద్వాజ్, నగరపాలక సంస్థ డిప్యూటి కమిషనర్ సతీష్‌కుమార్‌రెడ్డితో కలిసి సుంకేసుల రోడ్డు, జిపిఆర్ నగర్, తదితర ప్రాంతల్లో ఇంటింటి గణన ప్రక్రియను పరిశీలించారు. ఈసందర్భంగా డిప్యూటి డైరెక్టర్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న జనగణన ప్రక్రియ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాల రూపకల్పనకు ఎంతో కీలకమని తెలిపారు. ప్రతి ఇంటిని తప్పకుండా సందర్శించి ఖచ్చితమైన సమాచారాన్ని నమోదుచేయాలని సూచించారు. ఎలాంటి పొరపాట్లు లేకుండా డేటా నమోదుచేయడం ద్వారా భవిష్యత్తు ప్రణాళికలకు ఉపయోగకరమైన సమాచారం అందుతుందని పేర్కొన్నారు. ప్రస్తుతం అనేక రాష్ట్రాల్లో గృహ గణన ప్రక్రియ వేగవంతంగా కొనసాగుతుందని ఏపీలో ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారించి సర్వేను సమర్థవంతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా ఇంచార్జీ ఎన్ దిపక్ భరద్వాజ్ మాట్లాడుతూ ఫీల్డ్‌స్థాయిలో పనిచేస్తున్న సిబ్బంది ప్రతిరోజు నిర్దేశిత లక్ష్యాలను చేరుకునేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ప్రజలు కూడ గృహ గణన సిబ్బందికి సరైన సమాచారం అందించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈనెల 30 లోపు ఇంటి గణన ప్రక్రియ పూర్తిచేయాలని అదేశించారు.

## తాగునీటి సమస్యను పరిష్కరించిన అధికారులు

**దేవనకొండ, మే 21, ప్రభాతవార్త;** మండలంలోని తెర్నెకల్ గ్రామంలో తాగునీటి సరఫరాలో తలెత్తిన అంతరాయంపై వివిధ దినపత్రికల్లో వార్తా కథనాలు ప్రచురితమయ్యాయి. ఇందుకు స్పందించిన జిల్లా ఉన్నతాధికారులు వెంటనే సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ మేరకు గురువారం ఎంపీడీఓ జ్యోతి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మురళీ, డిప్యూటీ ఎంపీడీఓ గోపాల్ బృందం గ్రామానికి చేరుకున్నారు. గ్రామంలో ఉమ్మడిగా క్షేత్రస్థాయి పరిశీలన జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. గ్రామంలో అదనంగా రెండు నీటి ట్యాంకులను ఏర్పాటు చేసి ప్రత్యామ్నాయ సరఫరాను సిద్ధంగా ఉంచడం జరిగిందన్నారు. గ్రామంలో కొత్త మోటార్లను బిగించి నీటి సరఫరాను పున:రుద్ధరించినప్పటికీ కొన్ని వవీఉల్లో నీరు రాకపోవడానికి గల అంతర్గత కారణాలను పరిశీలించడం జరిగిందన్నారు. నీటి పైపులైన్ లోపల కొందరు స్థానికులు ఉద్దేశపూర్వకంగా బ్లేడ్లను ఉంచి ప్రవాహాన్ని అడ్డుకున్నట్లు తమ తనిఖీలో నిర్ధారణ అయ్యిందన్నారు. దీంతో నీటి సహజ ప్రవహానికి తీవ్ర అంతరాయం కలిగి కృత్రిమ కొరత ఏర్పడిందన్నారు. పైపులైన్ ప్రవాహాన్ని అడ్డుకుంటూ లోపల అమర్చిన సదరు బ్లేడ్లన్నింటినీ తొలగించి నీటి ప్రవాహాన్ని పున:రుద్ధరించినట్లు చెప్పారు. భవిష్యత్‌లో ఇలాంటి అక్రమ కదలికలు జరగకుండా, గ్రామంలోని అన్ని వీధులకు, కాలనీలకు నీటి పంపిణీ సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకుంటామని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను నేరుగా తమదృష్టికి తీసుకొస్తే వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.



## పరిశ్రమల్లో టెక్నికల్ యూరియా వాడాలి..

: వ్యవసాయానికి ఉపయోగించే యూరియా వాడరాదు. ..

: ఎస్పీవై ఆగ్రో ఇండస్ట్రీస్,నంది డైరీ లో తనికిలు.

**నంద్యాల, మే 21, ప్రభాతవార్త ప్రతినిధి :** నంద్యాల జిల్లా కేంద్రంలోని ఎస్ పి వై ఆగ్రో ఇండస్ట్రీస్, నంది డెయిరీ పరిశ్రమలను జిల్లా వ్యవసాయ అధికారి, నంద్యాల శ్రీ నున్న వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో వ్యవసాయ, పౌరసరఫరాలశాఖ లకు సంబంధించిన అధికారుల బృందం ఆకస్మికంగా తనిఖీ చేశారు . అక్కడ ఉపయోగిస్తున్న యూరియా ను పరిశీలించడం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ జిల్లా లో వివిధ పరిశ్రమలు అనగా లిక్కర్, పెయింట్స్, ప్లాస్టిక్, డెయిరీ మొదలగు వాటిని యూరియా వాడకంపై తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని, సాధారణంగా పరిశ్రమలకు టెక్నికల్ గ్రేడ్ యూరియా వాడతారని, వ్యవసాయానికి వాడే యూరియా ఉపగించరాదని తెలిపారు. ప్రస్తుతం తనిఖీ చేసిన పరిశ్రమలో టెక్నికల్ గ్రేడ్ యూరియానే ఉపయోగిస్తున్నారని నిర్ధారించుకోవడం జరిగిందని తెలిపారు. కావున జిల్లాలోని వివిధ పరిశ్రమల యాజమాన్యం టెక్నికల్ గ్రేడ్ యూరియా తప్ప వ్యవసాయానికి ఉపయోగించే యూరియాను వాడరాదని, ఎవరైనా నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవసాయ యూరియా వాడితే వారిపై ఎఫ్ సి ఓ 1985 ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో ఉప వ్యవసాయ సంచాలకులు గంగాధరరావు ,నంద్యాల మండల వ్యవసాయ అధికారి ప్రసాదరావు , సాంకేతిక వ్యవసాయ అధికారి కళ్యాణ్ పాల్గొనడం జరిగినది.



## హోం గార్డ్స్ కుటుంబాలకు.. : రూ.4 లక్షల ఆర్థిక సహాయం చెక్కుల పంపిణీ..

**కర్నూలు, మే 21, ప్రభాతవార్త:** కర్నూలు జిల్లా పోలీసు కార్యాలయంలో గురువారం హోం గార్డ్స్ కాంట్రిబ్యూషన్ ఫండ్ నుండి మంజూరైన రూ.4 లక్షల విలువైన చెక్కులను హోం గార్డ్స్ సదరన్ రీజియన్ కమాండెంట్ యం. మహేష్ కుమార్ బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో రెండు కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించారు. ఆదోని యూనిట్‌కు చెందిన హోం గార్డు వెంకటేశులు పదవీ విరమణ పొందడంతో రిటైర్మెంట్ గ్రాంట్ కింద రూ.2 లక్షల చెక్కును అందజేశారు. అలాగే కర్నూలు యూనిట్‌కు చెందిన హోం గార్డు కృష్ణ మృతి చెందడంతో, ఆయన భార్య సునీతకు మరణానంతర సహాయంగా రూ.2 లక్షల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో హోం గార్డు ఆర్ఐ పోతల రాజు, ఏఆర్ ఎస్సైలు కాంతరెడ్డి, ఎం. మహేశ్వరయ్య, మల్లికార్జున రెడ్డి, పోలీసు సిబ్బంది మరియు హోం గార్డ్స్ పాల్గొన్నారు.



# వెడ్డింగ్ కార్డులు, పెళ్లి పత్రికల పేరుతో ఏపీకే ఫైళ్లు.. సైబర్ మోసాలు..!

: ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.. : తెలియని లింకులు, ఏపీకే ఫైళ్లు తెరవొద్దని హెచ్చరిక.. : మోసానికి గురైతే వెంటనే 1930 సైబర్ సహాయ కేంద్రాన్ని సంప్రదించాలని సూచన : ఎస్పీ..

**కర్నూలు, మే 21, ప్రభాతవార్త :** ఇటీవల కాలంలో సైబర్ నేరగాళ్లు కొత్త పద్ధతుల్లో ప్రజలను మోసం చేస్తున్నారని, ముఖ్యంగా వెడ్డింగ్ ఇన్విటేషన్", పెళ్లి పత్రిక", శుభలేఖ", ఇన్విటేషన్ కార్డు" పేర్లతో మొబైల్ ఫోన్లకు ఏపీకే ఫైళ్లు పంపిస్తూ బ్యాంకు ఖాతాల నుండి డబ్బులు దోచుకుంటున్నారని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. వాట్సాప్, టెలిగ్రామ్, ఎస్ఎంఎస్ లేదా సామాజిక మాధ్యమాల ద్వారా "మా పెళ్లి పత్రిక చూడండి", "ఇన్విటేషన్ ఓపెన్ చేయండి", "వెడ్డింగ్ కార్డు ఏపీకే" వంటి పేర్లతో లింకులు లేదా ఫైళ్లు పంపుతున్నారని పేర్కొన్నారు. ఈ ఏపీకే ఫైళ్లను డౌన్‌లోడ్ చేసి మొబైల్‌లో ఇన్‌స్టాల్ చేసిన వెంటనే సైబర్ నేరగాళ్లు ఫోన్‌పై నియంత్రణ సాధించి, వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఓటీపీలు, యూపీఐ వివరాలు సేకరించి ఖాతాల్లోని నగదును కాజేస్తున్నారని హెచ్చరించారు. ప్రజలు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. తెలియని వ్యక్తులు పంపిన ఏపీకే ఫైళ్లను ఎట్టి పరిస్థితుల్లోనూ డౌన్‌లోడ్ చేయవద్దని తెలిపారు. ఏపీకే"తో ముగిసే ఫైళ్లను మొబైల్‌లో ఇన్‌స్టాల్ చేయకుండా ఉండాలని సూచించారు. గూగుల్ ప్లే స్టోర్ లేదా అధికారిక యాప్ స్టోర్ల ద్వారా మాత్రమే యాప్‌లను డౌన్‌లోడ్ చేసుకోవాలని చెప్పారు. ఓటీపీ, యూపీఐ పిన్, బ్యాంకు వివరాలు ఎవరితోనూ పంచుకోవద్దని హెచ్చరించారు. ఫోన్‌లో అనుమానాస్పద యాప్‌లు కనిపిస్తే వెంటనే తొలగించాలని, మొబైల్‌లో యాంటీ వైరస్ మరియు సెక్యూరిటీ అప్‌డేట్లు తప్పనిసరిగా ఉంచాలని సూచించారు. ఎవరైనా సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 సైబర్ సహాయ కేంద్రానికి కాల్ చేయాలని లేదా సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని తెలిపారు. అలాగే ఆన్లైన్ ద్వారా కూడా ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. ప్రజలు అప్రమత్తంగా ఉంటేనే సైబర్ నేరాలను అరికట్టగలమని, అనుమానాస్పద సందేశాలు, ఫైళ్లు వచ్చినప్పుడు వెంటనే జాగ్రత్త పడాలని ఎస్పీ ప్రజలకు సూచించారు.



# ఉచిత ఇసుకపై.. పటిష్ఠ చర్యలు

**(మొదటి పేజీ తరువాయి ) :** చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే సాండ్ పాలసీ, మైనింగ్ పాలసీ, ఎక్సైజ్ పాలసీలను అమలు చేశామని తెలిపారు. గత ప్రభుత్వంలో ఇసుక పాలసీ అమలు అస్తవ్యస్తంగా జరిగి కార్మికులు ఉపాధి కోల్పోయారని, ఎన్‌జీటీ కేసుల కారణంగా అధికారులు కోర్టులకు వెళ్లాల్సి వచ్చిందన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని ఉచిత ఇసుక పాలసీ అమలు చేసి ప్రజలకు తక్కువ ధరకే ఇసుక అందిస్తున్నామని చెప్పారు. ప్రస్తుతం రూ.202కే ఇసుక అందిస్తున్నామని, రవాణా దూరాన్ని బట్టి అదనపు చార్జీలు వసూలు చేస్తున్నామని తెలిపారు. వర్షాకాలానికి ముందే సరిపడా ఇసుక నిల్వలు ఉండేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. గత రెండేళ్లలో ప్రజలపై దాదాపు రూ.250 కోట్ల భారం పడకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుందని పేర్కొన్నారు. ఇసుక సరఫరాలో ఎలాంటి అవకతవకలు జరిగినా వెంటనే కఠిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మైనింగ్ రంగ అభివృద్ధికి ప్రత్యేక చర్యల వల్ల ఈ ఏడాది 30 శాతం వృద్ధి సాధించామని చెప్పారు. జిల్లాలో జొన్నగిరి గోల్డ్ మైన్స్ ఆపరేషన్‌లోకి వచ్చిందని, మరో రెండు మూడు ప్రాంతాలను గుర్తించామని తెలిపారు. జిల్లాలో డ్రోన్ సిటీ, రిలయన్స్ వంటి పరిశ్రమలతో పాటు ఓర్వకల్లు ప్రాంతంలో భారీ స్థాయిలో పరిశ్రమలు ఏర్పాటవుతున్నాయని మంత్రి పేర్కొన్నారు. ఇటీవల పుట్టపర్తిలో రక్షణ రంగానికి సంబంధించిన ప్రాజెక్టులకు శంకుస్థాపనలు జరిగాయని తెలిపారు. ప్రపంచ స్థాయి సంస్థలు ఆంధ్రప్రదేశ్ వైపు ఆకర్షితమవుతున్నాయని, దీనికి ప్రభుత్వం అమలు చేస్తున్న స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాలు, పారిశ్రామిక అనుకూల పాలసీలే కారణమని మంత్రి వెల్లడించారు. భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్‌ను దేశంలో నెంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.

# గనుల అభివృద్ధికి.. ప్రత్యేక చర్యలు

**(మొదటి పేజీ తరువాయి ) :** సుమారు రూ.300 కోట్ల ఆదాయం తగ్గిపోయినా ప్రజలకు ఇసుక కొరత రాకుండా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఎన్జీటీ, ఈసీ అనుమతుల మంజూరులో ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని, మైనింగ్ రంగంలో వ్యాల్యూ ఎడిషన్ వైపు అడుగులు వేయాల్సిన అవసరం ఉందన్నారు. దేశానికి వచ్చిన పెట్టుబడుల్లో 25 శాతం పెట్టుబడులు ఆంధ్రప్రదేశ్‌కు వచ్చినట్లు తెలిపారు. గూగుల్, ఆర్సెలార్ మిట్టల్ వంటి సంస్థలతో పాటు రక్షణ రంగ ప్రాజెక్టులు పుట్టపర్తిలో ప్రారంభమయ్యాయని, కర్నూలు జిల్లాలో డ్రోన్ సిటీ, రిలయన్స్ తదితర పరిశ్రమలు ఏర్పడుతున్నాయని వెల్లడించారు. కర్నూలు, నంద్యాల జిల్లాల్లో మైనింగ్ రంగ అభివృద్ధికి అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి మాట్లాడుతూ జిల్లాలో ప్రస్తుతం 5 ఓపెన్ రీచ్‌లు, 5 డీసిల్టేషన్ పాయింట్లు పనిచేస్తున్నాయని తెలిపారు. ఓపెన్ రీచ్‌ల వద్ద సుమారు 3 లక్షల టన్నుల ఇసుక నిల్వలు ఉన్నాయని, జిల్లాలో ఇసుక కొరత సమస్య లేదన్నారు. డీసిల్టేషన్ పాయింట్లలో కూడా పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. జూన్ 1 నుంచి అక్టోబర్ 15 వరకు 6 లక్షల టన్నుల ఇసుక అందుబాటులో ఉంచాలని లక్ష్యంగా పెట్టుకున్నప్పటికీ ప్రస్తుతం 12 లక్షల టన్నుల ఇసుక నిల్వలు ఉన్నాయని తెలిపారు. నంద్యాల జిల్లాకు ఆత్మకూరు, నందికొట్కూరు డిపోల ద్వారా ఇసుక సరఫరా చేస్తున్నామని వెల్లడించారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ అక్రమ ఇసుక రవాణాపై ప్రత్యేక నిఘా పెట్టామని, అక్రమంగా ఇసుక తరలించే వాహనాలను సీజ్ చేస్తున్నామని తెలిపారు. జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ మాట్లాడుతూ జిల్లాల విభజన తర్వాత ప్రధాన ఖనిజాలు నంద్యాల జిల్లాకు వెళ్లాయని, ప్రస్తుతం చిన్న సిమెంట్ పరిశ్రమలు మాత్రమే ఉన్నాయని తెలిపారు. జిల్లాలో అన్ని ఇసుక రీచ్‌లు కార్యకలాపాల్లో ఉన్నాయని, రాబోయే మూడు నెలలకు సరిపడా నిల్వలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ఫిర్యాదులు వచ్చిన వెంటనే చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. సమావేశంలో టీడీపీ జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ, గ్రంథాలయ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర, మంత్రాలయం టీడీపీ ఇంచార్జి రాఘవేంద్ర రెడ్డి, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, ఇన్‌చార్జి డీడీ మైన్స్ నాగిని, గనుల శాఖ అధికారులు పాల్గొన్నారు.

## డైలీ పనిచేసే కార్మికులకు వేతనాలు చెల్లించాలి




**డోన్, మే 21, ప్రభాతవార్త :** మున్సిపాలిటీలో పనిచేస్తున్న 20 మంది డైలీ పని చేసే కార్మికులకు వేతనాలు చెల్లించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకయ్య డిమాండ్ చేశారు గురువారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ కి ఉన్నత పత్రం సమర్పించారు సందర్భంగా సుంకయ్య మాట్లాడుతూ మూడు నెలలుగా వేతనాలు అందక ఇబ్బందులు పడుతున్నారని కనీసం నిత్యవసర వస్తువులు పెరిగినటువంటి పరిస్థితులలో వేతనాలు ఇవ్వకపోతే వారి కుటుంబాలు ఇలా గడుస్తాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు ఇంటి బాడుగలు కరెంటు బిల్లులు స్కూల్ ఫీజులు పాల్ బిల్లు కట్టుకోలేక వారి పరిస్థితి దయనీయంగా మారిందని అన్నారు కార్మికులకు కిరాణా అంగడి వారు కూడా అప్పు ఇవ్వడం లేదని వెంటనే వేతనాలు చెల్లించాలని విజ్ఞప్తి చేశారు మున్సిపల్ ప్రత్యేక అధికారి ఆర్డిఓ నరసింహులు సారు బాధ్యతతో వేతనాలు చెల్లింపులో నిర్లక్ష్యం మానుకొని ప్రత్యేక దృష్టి పెట్టి మున్సిపల్ కార్మికుల వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జి అబ్బాస్ డోన్ మండల కార్యదర్శి పులి శేఖర్ ఏ పుల్లయ్య డిప్యూటీ కార్యదర్శి ఎన్ కె రామ్మోహన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్ అన్వర్షన్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ బడిలో చేర్పిద్దాం.. ఊరు బడిని కాపాడుకుందాం

: టిడిపి గ్రామ అధ్యక్షుడు బత్తిన రాజశేఖర్..

**పత్తికొండ, మే 21, ప్రభాతవార్త :** బడి పిలుస్తుందని కార్యక్రమంలో భాగంగా విద్యాశాఖ పిలుపుమేరకు ప్రభుత్వ బడిలో విద్యార్థులను చేర్పిద్దాం...ఊరు బడిని కాపాడుకుందాం అనే నినాదంతో పత్తికొండ మండల పరిధిలోని నలకదొడ్డి గ్రామంలో ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా టిడిపి గ్రామ అధ్యక్షుడు బత్తిన రాజశేఖర్ పాల్గొని గ్రామంలో పుర వీధుల గుండా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా బత్తిన రాజశేఖర్, ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల ప్రత్యేకతను ప్రజలకు తెలిసే విధంగా ప్రచారం చేశారు.ప్రభుత్వ బడులు ఊరికి గర్వకారణం అని పిల్లలను ఊరి బడిలో చేర్పించడం తల్లిదండ్రులు సగర్వంగా భావించాలని పేర్కొన్నారు. ప్రపంచం గర్వించదగా మేధావులంతా ప్రభుత్వ పాఠశాలలోనే చదవారని గుర్తు చేశారు.పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగా ఉన్న ప్రభుత్వ పాఠశాలను రక్షించుకోకపోతే భవిష్యత్తు అందాకారంగా మారుతుందని హెచ్చరించారు.బడి వయసున్న బడి పిల్లలను ప్రభుత్వ బడిలోనే చేర్పించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ పూలరంగడు,లక్ష్మిరెడ్డి,రఘు శేఖర్,కుబేర. గ్రామపెద్దలు తదితరుల పాల్గొన్నారు




# ప్రభుత్వం నిర్ణయించిన రోజువారి ఉపాధికూలీలకు రూ.307లు వేతనం ఇవ్వాలి

**– సిపిఎం, సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ పార్టీ అధ్వర్యంలో ఎంపిడిఓ ఆఫీస్ ముట్టడి**

**పగిడ్యాల, మే 21, ప్రభాతవార్త :** ప్రభుత్వం నిర్ణయించిన రోజువారి ఉపాధికూలీలకు రూ. 307లు వేతనం ఇవ్వాలనీ సిపిఐ (ఎం) సిపిఐ (ఎంఎల్) లిబరేషన్‌పార్టీ, ప్రజాసంఘాలు, ఆంధ్రప్రదేశ్ వ వ్యసాయ కార్మికసంఘం గ్రామీణ వ్యవసాయ కార్మిక సంఘం 35 మేటీలు, జాతీయ ఉపాధి శ్రామికుల ఆధ్వర్యంలో గురువారం మండల అభివృద్ధి కార్యాలయం ముట్టడించారు. ఎపిఓ మద్దిలేటికి సమస్యలతో కూడిన వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ధర్నా నిర్వహించారు. గంధం ఉశేనమ్మ అధ్యక్షత వహించిన కార్యక్రమంలో సిపిఐ (ఎం) మండల కన్వీనర్ పి.పక్కీర్‌సాహెబ్, సిపిఐ (ఎంఎల్) లిబరేషన్‌పార్టీ జిల్లా కార్యదర్శి పిక్కిలి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉపాధికూలీలకు వేతనం రూ.300లు కూడా పడటంలేదనీ పగిడ్యాలలో చాలా తక్కువ వేతనం పడుతుందనీ, కావున 307లు వేతనం వచ్చేవిధంగా చూడాలనీ కోరుతూ పనిమానుకొని మండల అభివృద్ధి కార్యాలయం ముట్టడితోపాటు ధర్నా కార్యక్రమం చేపట్టారన్నారు. మండల కేంద్రమైన పగిడ్యాలలో ఫీల్డ్‌అసిస్టెంట్ లేనందున కూలీలకు ఉపాధిపనులు కల్పించడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఇన్‌చార్జ్ ఫీల్డు అసిస్టెంట్ లేకుండా ఫీల్డ్‌అసిస్టెంటును రాజకీయ జోక్యంలేకుండా నియమిస్తే సమస్యలు తలెత్తవన్నారు. ఉపాధికూలీలకు 125రోజులు పనికల్పించాలనీ ప్రతి వ్యవసాయకూలీకి పని కల్పించేవిధంగా చూడాలన్నారు. సకాలంలో వేతనం చెల్లించేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పనిచేసేచోట మజ్జిగ మెడికల్ కిట్లు చేర్పాటు చేయాలనీ, సమ్మర్ వేసవి అలవెన్స్ 30శాతం కల్పించాలనీ పక్కీర్‌సాహెబ్, పిక్కిలి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఏపిఓ మద్దిలేటి మాట్లాడుతూ కొలతలు బట్టి వేతనం చెల్లించడం జరుగుతుందన్నారు. గత వారంలో చేసిన పనికి తక్కువ వేతనం ఎందుకు వచ్చిందో పరిశీలించి ఎక్కువ వేతనం పడేవిధంగా ప్రయత్నం చేస్తామనీ ఏపిఓ మద్దిలేటి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మేటీలు కుమ్మరి హనుమన్న, యం.శ్రీనివాసులు, నరసింహులు, పెరుమాళ్ళ సుధాకర్, పుల్లయ్యగౌడు, మల్‌రెడ్డి జ్ఞానసూర్యడు, శాంతి, యం.లింగన్న తదితరులు పాల్గొన్నారు.





# పగిడ్యాలలో జన్‌సున్వాయ్‌లో చెంచు కాలనీవాసుల అర్జీలస్వీకరణ



**పగిడ్యాల, మే 21, ప్రభాతవార్త :** పగిడ్యాల మండల కేంద్రంలోని సచివాలయంలో గురువారం ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు జన్ సున్వాయ్ (ప్రజా సమస్యల అర్జీల స్వీకరణ) కార్యక్రమంలో భాగంగా చెంచుకాలనీ వాసుల అర్జీలను డిప్యూటీ ఎంపిడిఓ అబ్బుర్ రహీం, ఎఓ నాగేంద్రకుమార్ స్వీకరించారు. అర్జీలు సమర్పించిన చెంచుకాలనీకి చెందిన గిరిజనులు కాలనీలో దీర్ఘకాలికంగా ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులకు వివరించారు. తాగునీటి సమస్య, సీమెంటు రోడ్లు, డ్రైనేజి సౌకర్యం, ఇండ్లస్థలాలతో పాటు పక్కాగృహాల మంజూరు, అర్హులైనవారికి సామాజిక ఫించన్లు, రేషన్ కార్డుల పంపిణీ వంటి వివిధరకాల సమస్యలపై వారు అధికారులకు అర్జీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో చెంచుకాలనీవాసులు పాల్గొన్నారు.

# 25 రోజులు ఎరువుల అమ్మకాల నిలుపుదల

**– ఏడీఏ విజయశేఖర్**



**రుద్రవరం, మే 21, ప్రభాతవార్త:** అనుమతులు లేని ఎరువులను 25 రోజుల వరకు అమ్మకాల నిలుపుదల చేయడం ఆళ్లగడ్డ సహాయ వ్యవసాయ సంచాలకులు విజయశేఖర్ అన్నారు. ఈసందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ మండలంలోని ఆలమూరు గ్రామంలో మదీనా ఎరువుల దుకాణాన్ని రుద్రవరం మండల వ్యసాయ అధికారి సుమతి ఆధ్వర్యంలో అకస్మికంగా తనిఖీచేయడం జరిగిందని ఏడిఏ విజయశేఖర్ అన్నారు. అలాగే మదీనా ఎరువుల దుకాణంలో యూరియా 30.600 మెట్రిక్ టన్నులు, 20-20-013 ఎరువులు 2.3 టన్నులు, ఎంవోపీ1.5 టన్నులు వాటి విలువ రూ.2,72,30.50 రూపాయల ఎరువుల సరైన అనుమతి పత్రాలు లేనందువల్ల 25 రోజుల పాటు ఎరువుల అమ్మకాలను నిలుపుచేస్తున్నట్లు ఆయన తెలిపారు. వీరి వెంట వ్యవసాయ సిబ్బంది ఉన్నారు.

# ఎస్సీ కుటుంబాలకు సంఘీభావం తెలిపిన టీడీపీ నాయకులు

**కొలిమిగుండ్ల, మే 21, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల పరిధిలోని అబ్దులాపురం గ్రామంలో ఉన్న దళిత కుటుంబాలకు చెందిన కార్యకర్తలను సమన్వయం చేసుకొని గురువారం దళితకుంటుబీకుల ఇళ్ళవద్దకు వెళ్లి గత వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు దళిత కుటుంబాలకు చేసిన అన్యాయాలను వివరిస్తు అలాగే డ్రైవర్ వివి సుబ్రమణ్యం, డా.సుధాకర్ మృత్యువాత పడిన సంఘటనలను ఎస్సీలపై జరిగిన ప్రధాన దౌర్జన్యాలను తెలియజేస్తు వాటిని ఖండిస్తు ఎస్సీ కుటుంబాలకు సంఘీభావం తెలిపారు. ఈకార్యక్రమంలో కొలిమిగుండ్ల టీడీపీ ప్రచార కార్యదర్శి శివరామిరెడ్డి, ఎస్ వెంకటరామిరెడ్డి, ఆశ్వర్థరెడ్డి దళిత సామాజికి వర్గానికి చెందిన వి కిశోర్, జె యేసేపు, సెల్లరాజ్, మంద బాష తదితరులు పాల్గొన్నారు. మంత్రి బీసీ జనార్థన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఎస్సీ కుటుంబీకులకు సంఘీభావం తెలిపినట్లు టీడీపీ నాయకులు పేర్కొన్నారు.

# ఉపాధి కూలీలకు రెండు ఫోటోలు తప్పనిసరి

**కొత్తపల్లి, మే 21, ప్రభాతవార్త:** ఉపాధి హామి పనుల్లో భాగంగా ఉపాధి కూలీలు రెండు ఫోటోలను నేషనల్ మైబల్ మానిటరింగ్ సిస్టం యాప్‌లో తప్పనిసరిగా నమోదుచేయాలని ఉపాధి హామి ఏపీవో విమలమ్మ ఉపాధి కూలీలకు సూచించారు. ఆమె గురువారం మండల పరిధిలోని ఎదురుపాడు, కొక్కెరంచ గ్రామాల్లో ఉపాధి హామి పనులను పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పని ప్రదేశానికి చేరుకున్న వెంటనే ప్రతికూలీ వ్యక్తిగత ఫోటోను యాప్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. అలాగే పని ముగిసిన తర్వాత కూలీలందరు కలిసి వుండే గ్రూప్ ఫోటోను అప్‌లోడ్ తప్పనిసరిగా చేయాలన్నారు. ఉదయం, సాయంత్రం రెండుసార్లు హాజరు నమోదు అయితేనే పూర్తి వేతనం అందుతుందన్నారు. ప్రతికూలీ సరైన కొలతల ప్రకారం పనిచేయాలని కొలతల ప్రకారం వేతనాలు అందుతాయన్నారు. అనంతరం ఆమె పనుల నాణ్యతను, మస్టర్ రోల్స్‌లను పరిశీలించారు. ఉపాధిహామి కూలీలు పనుల్లో నిర్లక్ష్యం వహించకుండా జాగ్రత్తలు వహించి ఎలాంటి లోటుపాట్లు ఉండకుండా ఫీల్డ్ అసిస్టెంట్‌లు చూసుకోవాలన్నారు. వేసవికాలం నేపథ్యంలో ఎండలు ఎక్కువగా ఉండడం వల్ల పనిప్రదేశంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్‌లు బాలకృష్ణ, అయా గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.



# కిశోరి వికాసం.. బాలికల భవిష్యత్తుకు పునాది



**కొత్తపల్లి, మే 21, ప్రభాతవార్త:** కిశోరి వికాస కార్యక్రమం బాలికల బంగారు భవిష్యత్తుకు పునాది వేస్తుందని ఎంపీడివో మేరి, కొత్తపల్లి ఎస్ఐ జయశేఖర్‌లు అన్నారు. వారు గురువారం మండల కేంద్రం కొత్తపల్లి ఎంపీడివో కార్యాలయం నందు ఐసీడీఎస్ సూపర్‌వైజర్‌లు కుమారి, నాగేశ్వరమ్మల ఆద్వర్యంలో కిశోరి వికాసం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 11 నుండి 18 ఏళ్ళ బాలికలు చదువుపై దృష్టిపెట్టెలా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. 18 ఏళ్లు నిండకుండా పెల్లి చేయరాదని 18 ఏళ్ళ లోపు బాలికలకు వివాహం చేస్తే చట్టరీత్యా నేరమని అలా చేస్తే పోలీస్‌స్టేషన్‌లో గానీ, ఐసీడీఎస్ అధికారులకు గానీ సమాచారం అందించాలన్నారు. ప్రతిబాలిక తన పూర్తి సామార్థ్యాన్ని తెలుసుకోగలిగేలా సమగ్ర అభివృద్ధి సొంతం చేసుకునేలా ఈ కార్యక్రమం ద్వారా చేయూత నివ్వనున్నట్లు వివరించారు. ప్రతిగ్రామంలో బాలికల సంఘాలు ఏర్పాటు చేసి వారి సమస్యల పరిష్కారానికి కృషిచేయనున్నట్లు తెలిపారు. బాలికలకు ఆత్మరక్షణ, డిజిటల్ భద్రత, సైబర్ క్రైం, అన్‌లైన్ వేదికలపై జాగ్రత్తగా ఉండేలా అవగాహన కల్పించినట్లు తెలిపారు. డ్రాపౌట్స్ బాలికలు తిరిగి చదువుకునేలా ప్రొత్సహించడం, వృత్తి విద్య, ఉపాధి అవకాశాలు పెంచడం, బాల్యవివాహాలను అడ్డుకోవడం అంశంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి ఎంపీడివో సుబ్బరావు, చైల్ట్ ప్రొటెక్షన్ అఫీసర్ దరగయ్య, అయా శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయం : ఖాసీం వలి



**ఎమ్మిగనూరు టౌన్, మే 21, పభాతవార్త:** భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 35వ వర్ధంతి సందర్భంగా ఎమ్మిగనూరు పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన సేవలను స్మరించుకున్నారు. ఎమ్మిగనూరు కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ ఖాసీం వలి మాట్లాడుతూ, దేశంలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అభివృద్ధికి పునాది వేసిన మహోన్నత నాయకుడు రాజీవ్ గాంధీ అని కొనియాడారు. టెక్నాలజీని సామాన్య ప్రజలకు చేరువ చేసి యువతకు కొత్త అవకాశాలు కల్పించిన దూరదృష్టి గల నాయకుడని అన్నారు. ప్రధానిగా ఉన్న సమయంలో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి దేశ అభివృద్ధికి విశేష కృషి చేశారని తెలిపారు. తమిళనాడులోని శ్రీపెరంబుదూరులో జరిగిన ఉగ్రదాడిలో రాజీవ్ గాంధీ మరణించడం దేశానికి తీరని లోటని పేర్కొన్నారు. యువత రాజీవ్ గాంధీ ఆశయాలను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వీరేష్ యాదవ్, షబ్బీర్ దేశాయ్, ఆసిఫ్, నరసప్ప, హర్ష, గోల్డ్ రఫిక్, నియమత్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు బంధు కొల్లి నాగేశ్వరరావుకు ఘన నివాళులు

**: ఆరవ వర్ధంతి కార్యక్రమం నిర్వహన**




**కర్నూలు హాస్పిటల్, మే 21, ప్రభాతవార్త :** ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడు, రైతు బంధుగా పేరుగాంచిన కొల్లి నాగేశ్వరరావు ఆరవ వర్ధంతి కార్యక్రమం స్థానిక సి.ఆర్ భవన్‌లో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కే. రామాంజనేయులు, రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె. జగన్నాథం పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కొల్లి నాగేశ్వరరావు రైతుల సమస్యల పరిష్కారం కోసం జీవితాంతం పోరాడిన మహానేత అని కొనియాడారు. రైతాంగ సమస్యలపై ఎన్నో ఉద్యమాలు నిర్వహించి రైతులకు అండగా నిలిచారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్. లెల్లిన్ బాబు, కె. నాగేంద్రయ్య, సి. మహేష్, డి. శ్రీనివాసరావు, బీబీ రాముడు తదితరులు పాల్గొన్నారు.

# అటవీ రెవెన్యు భూముల రికార్డులు స్పష్టంగా నవీకరించాలి

**: రిజర్వు ఫారెస్టు భూములను ఇతర వినియోగాలకు మార్చొద్దు : రీ సర్వే అటవీ రెవెన్యు శాఖల సమన్వయం కీలకం : జిల్లా కలెక్టరు**

**నంద్యాల, మే 21, ప్రబాతవార్తప్రతినిధి :** అటవీ భూముల మరియు రెవున్యు భూములకు సంబందించి రికార్డుల నవీకరణ రీ సర్వే ప్రక్రియలను పూర్తి స్పష్టతతో నిర్వహించాలని జిల్లా కలెక్టరు అదికారులను అదేశించారు. గురువారము కలెక్టరు చాంబరు నుండి జూమ్ కాన్ఫరెన్సు ద్వారా అటవీ మరియు రెవెన్యు డివిజనల్ అదికారులతో నిర్వహించిన సమీక్ష సామవేషములో కలెక్టరు మాట్లాడుతూ అటవీ భూముల వివరాల సేకరణకుప్రత్యేక ప్రొఫార్మాలు రూపొందించినట్లు తెలిపారుఅటవీ మరియు రెవున్యుభూములకు సంబందించి అన్ని వివరాలను సూచించిన ప్రొఫార్మా 1 ప్రకరాము పూర్తి స్థాయిలో నమోదు చేసి సమర్పించాలని అదికారులను ప్రొఫార్మల్లో అలాగేసిపి ల్యాండ్స్ కు సంబందించి న వివరాలను మూడో ప్రొపార్మాలో పొందుపరచి పూర్తి సమాచారముతో సమగ్ర నివేదికలు అందించాలని సూచించారు. ఏ భూమి అటవీ భూమి ఏదీ రెవున్యు భేమిఅనే అంశాలన్ని రికార్డుల అదారముగా ఖచ్చితమైన నిర్దారించాలని సూచించారు. ఫారెష్టు శాఖ ద్వారా రిజర్వు ఫారెష్టు నోటిపై చేయబడిన భూములు లేదా అర్ఎస్అర్ రికార్డుల్లో ఫారెస్టుగా నమోదైన ప్రాంతాలను ఎట్టి పరిస్థితుల్లోఇతర వినియోగలకు మార్చరాదని స్పష్టం చేశారు. అటవీ భూలను అటవీ ప్రాంతాలుగనే పరిరక్షించడము ప్రభుత్వ ప్రదాబాద్యత అని పేర్కొన్నారు. భూములపై వ్యక్తులకు పట్టాలు ఉన్నప్పటికి రెవెన్యు రికార్డు



ల్లోముందుగా సంబందిత భూములను ఫారెస్టు గా అప్‌డేటా చేయాల్సిన అవసరము ఉందన్నారు. అనంతరము చట్టపరమైన మరియు పరిపాలన పరమైన అంశాలను పరిశీలించి తుదపరి చర్యలు చేపట్టవచ్చుని తెలిపారు. జిల్లాలో 200కుపైగా గ్రామాల్లో రీ సర్వే వేగంగా కొనసాగుతోర్దని ఫారెస్టు బౌండరీల నిర్ణయంలో వివాదాలు తలెత్తకుండా అర్డివోలు తమశీలుదార్లు సపర్వేయర్తఓ పాటు అటవీ శాఖ అదికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. బౌండరీ ఫిక్సేషన్ సమయంలో ఫారెస్టు శాఖకు తప్పని సరిగా ముందస్తు సమాచారము ఇవ్వాలని సంబందవిత సర్వేయర్లు మరియు అదికారులు లిఖిత పూర్వకముగా కమ్యూనికేషన్‌పంపాలని అదేశించారు. రీ సర్వే షెడ్యూల్‌ను ఫేజ్‌వైజ్‌గా డిఎఫ్ఓలకు వెంటనే పంపించాలని గ్రామసభలు లేదా ఫిల్డ్‌సందర్శనలకు కనీసము వారం ముందు అటవీ శాఖకు సమాచారము అందేలా చూడాలని కలెక్టరు రెవెన్యు అదికారునలు అదేశించారు. వెబ్‌ల్యాండ్‌లో అటవీ భూములుగా నమోదైన సర్వే నంబర్లు ఫారెసుప్ట లైక్ ఏరియాస్ సిఏ ల్యాడ్స్‌కు సంబందించిన వివరాలను సమగ్రంగా సేకరిస్తున్నట్లు వెల్లడించారు. గతంలో పొరపాటు రెవెన్యు జారీ చేసిన ప్రాంతాల సాగులో ఉన్న అటవీ భూములను గుర్తించి తిరిగి ఫారెస్టు శాఖకు అప్పగించే అంశంపైకూడా పరిశీలించాలన్నారు. రిజర్వు ఫారెస్టు ప్రాతాంలు రెవున్యు రికార్డుల్లో అడవిగా నమోదైన భూములు బయోడైవర్శిటీ కలిగిన ఫారెస్టులైన్ ఏరియాస్‌ను మూడు కేటగిరీలూ విభజించి నివేదికలు సిద్ధం చేస్తున్నట్లు పేర్కొన్నారు. డోన్ మండలంలో అడవి పొరంబోకు నామకరణంతో ఏర్పడిన సమస్యలపై సమగ్ర పరిశీలన చేపట్టలనిఅదేశించారు. కొత్తకోట గ్రామంలో రెవెన్యు రికార్డులో ఇంకా అటవీ భేమిగా రమోద్దై ఉన్న110 ఎకరాలభూమిపై ప్రత్యేక తనికీలు నిర్వహించాలని అటవీ శాఖ అదికారులరు అదేశించారు. బనగానపల్లె పరితదిలో ప్రవేటు అదీనములో ఉన్న రిజర్వు ఫారెస్టు భూములపై రీ చెక్ చేయాలని సంబందిత అదికారులను అదేశించారు. పాములపాడు మండలంలో అర్ఓఎఫ్అర్ నోటిపికేషన్ మరియు మ్యాపింగ్ మద్య ఉన్న వ్యాత్యాసాలపై సమగ్ర సర్వే నిర్వహించి మయే 26లోపు నివేదిక సమర్పించాలని అదేశించారు. అలాగే అజెండా 1 అజెండా 2 కు సంబందించి అన్ని వివరానలు మే 25 లోగా కలెక్టరేట్‌కు పంపాలని కలెక్టరు అదేశించారు.

**NATIONAL SEEDS CORPORATION LIMITED**
(A Government of India Undertaking)
"An ISO 9001:2015 & ISO 14001:2015 Company"
REGIONAL OFFICE, 17-11,Tukaram Gate, Lalaguda,
Secunderabad-500017.(TG) PH: 040 -27731152, 27730635
Mail ID- rm.secunderabad@indiaseeds.com

**NOTICE INVITING E-TENDER/ ई-निविदा आमंत्रण सूचना**

National Seeds Corporation Limited, Regional office, Secunderabad invite tenders through e-tendering for purchase of Soyabean (JS 9305, KDS 726 & KDS 753), Red Gram (WRGE 121, WRGE 93) and Black Gram (T-9 & PU-31) Certified or Truthfully Labelled (TL) from reputed seed producers / suppliers. Tender Document can be downloaded from **website https://indiaseeds.enivida.com from 22.05.2026, 16.00 hrs.** The Tender fee is Rs.1180 and for further details visits our website www.indiaseeds.com. Tenders without Tender Fee and EMD will be rejected.

If opening date happens to be holiday, the tender will be opened on next working day. If any changes will be placed only on NSC web-site.

No. 1(23)/Mktg /NSC-HYD/2026-27/
Date: 21.05.2026

Regional Manager
National Seeds Corporation
Secunderabad

04 page 22_04 page 22.qxd 22-05-2026 AM 01:40 Page 1




# అక్రమ మద్యంపై.. ఉక్కుపాదం

**: సారా తయారీదారులకు ప్రత్యామ్నాయ ఉపాధి**
**: పునరావృత నేరస్థులపై పీడీ చట్టం అమలు చేయాలి**

**కర్నూలు, మే 21, ప్రభాతవార్త :** అక్రమ మద్యం, నాటు సారాను సమూలంగా నిర్మూలించాలని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు మరియు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో ఎక్సైజ్ శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మంత్రి మాట్లాడారు. సరిహద్దు ప్రాంతాలు, బోర్డర్ జిల్లాల నుంచి జరిగే అక్రమ మద్యం రవాణాను పూర్తిగా అరికట్టాలని సూచించారు. నాటు సారా తయారీ నిర్మూలనపై ప్రత్యేక దృష్టి పెట్టాలని చెప్పారు. సెప్టెంబర్ నాటికి ప్రస్తుత పాలసీ ముగుస్తుందని, అనంతరం కొత్త పాలసీపై త్వరలోనే మార్గదర్శకాలు జారీ చేస్తామని తెలిపారు. మద్యం దుకాణాల సమయాలు, ఎంఆర్‌పీ ధరల ఉల్లంఘనల విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడవద్దని అధికారులకు స్పష్టం చేశారు. ప్రజల ఆరోగ్యం అత్యంత ముఖ్యమని, దాన్ని దృష్టిలో పెట్టుకుని అధికారులు పనిచేయాలని సూచించారు. జిల్లాలో నాటు సారా తయారీ మానేసిన వారికి ప్రత్యామ్నాయ ఉపాధి కల్పిస్తున్న తీరును మంత్రి అభినందించారు. భవిష్యత్తులో కూడా ఇదే విధంగా కొనసాగించాలని అధికారులను ఆదేశించారు. పదేపదే సారా తయారీకి పాల్పడే వారిపై పీడీ చట్టం అమలు చేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి మాట్లాడుతూ అక్రమ మద్యం రవాణా, నాటు సారా నిర్మూలనకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇప్పటివరకు 36 మందికి ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించామని, పెండింగ్‌లో ఉన్న మరో 50 మందికి నెల రోజుల్లో ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు చేపడతామని చెప్పారు. ఎన్డీపీఎల్ (నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్) నేరాలు గణనీయంగా తగ్గాయని, వాటిని మరింత నియంత్రించేందుకు చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. మద్యం ధరల ఎంఆర్‌పీ ఉల్లంఘనలు, షాప్ టైమింగ్స్‌పై కఠిన పర్యవేక్షణ కొనసాగుతోందన్నారు. పునరావృత నేరస్థులపై పీడీ కేసులు నమోదు చేస్తున్నామని, ఇప్పటివరకు ముగ్గురిపై పీడీ చట్టం అమలు చేసినట్లు వెల్లడించారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ ఎక్సైజ్ శాఖ, పోలీస్ శాఖ సమన్వయంతో పనిచేస్తున్నాయని తెలిపారు. ముఖ్యంగా సరిహద్దు ప్రాంతాల్లో అక్రమ మద్యం రవాణా, గంజాయి నియంత్రణపై సంయుక్తంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలు చేపడుతున్నామని చెప్పారు. ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ శ్రీదేవి కర్నూలు, నంద్యాల జిల్లాల్లో ఎక్సైజ్ శాఖ చేపడుతున్న చర్యలను వివరించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, ఎక్సైజ్ శాఖ అసిస్టెంట్ కమిషనర్ హనుమంతరావు, సూపరింటెండెంట్ సుధీర్, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, మంత్రాలయం టీడీపీ ఇంచార్జి రాఘవేంద్ర రెడ్డి, ఎక్సైజ్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.




# అర్హులైన ప్రతి పౌరుడు ఓటరు జాబితాలో తమ పేరు చూసుకోండి



**ఆదోని మే 21 ప్రభాతవార్త :** అర్హులైన ప్రతి పౌరుడు తమ పేరును ఓటరు జాబితాలో ఉందో లేదో పరిశీలించుకోవాలని ఆదోని నియోజకవర్గం సబ్ కలెక్టర్ మరియు ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ మధుసూదనా రెడ్డి అన్నారు. భారత ఎన్నికల సంఘం జారీ చేసిన ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం (స్పెషల్స్ ఇంటెన్సివ్ రెవిషన్ ) మార్గదర్శకాల అమలు నేపథ్యంలో, ఆదోని నియోజకవర్గ సబ్ కలెక్టర్ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ మధుసూదన రెడ్డి అధ్యక్షతన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో అసిస్టెంట్ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్లు శేషపాణి, బాబు, తిమ్మక్కతో పాటు వివిధ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు. సమావేశంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం షెడ్యూల్, పోలింగ్ స్టేషన్ల యుక్తీకరణ, బూత్ లెవల్ ఏజెంట్ల నియామకం, పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం, అర్హులైన ఓటర్ల నమోదు, ఓటరు వివరాల సవరణ తదితర అంశాలపై సమగ్రంగా చర్చించబడింది. ప్రతి రాజకీయ పార్టీ ఎన్నికల ప్రక్రియలో చురుకుగా పాల్గొని ప్రతి పోలింగ్ స్టేషన్‌కు బూత్ లెవల్ ఏజెంట్లను నియమించాలని సబ్ కలెక్టర్ సూచించారు. అదేవిధంగా, ఓటరు జాబితా సవరణ కార్యక్రమంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు. అర్హులైన ప్రతి పౌరుడు తమ పేరు ఓటరు జాబితాలో ఉన్నదో లేదో పరిశీలించుకొని, అవసరమైన మార్పులు, చేర్పులు, తొలగింపుల కోసం సంబంధిత బూత్ లెవల్ అధికారులను సంప్రదించాలని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించబడుతుందని పేర్కొన్నారు.

# హోసూరులో ఎస్సీ కాలనీ సందర్శించిన ఎమ్మెల్యే

**: సమస్యలను అడిగి తెలుసుకున్న కేఈ శ్యాంబాబు**



**పత్తికొండ మే 21, ప్రభాతవార్త :** ఎస్సీ కాలనీ ఉన్న సమస్యలను పరిష్కరించుకునేందుకు ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబుప్రజలతో ముఖాముఖి మాట్లాడారు. ప్రధానంగా సిసి రోడ్లు డ్రైనేజీలు విద్యుత్ స్తంభాలు నీటి సమస్యను పరిష్కరించాలని కోరారు తక్షణమే ప్రభుత్వ అధికారులకు ప్రభుత్వానికి తెలియజేస్తామని ఆయన హామీ ఇచ్చా టిడిపి నాయకులు అంజి రాజేష్ రమేష్ రంగన్న వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు

# దక్షిణ కాశీ యాగంటి క్షేత్రాన్ని ప్రతి భారతీయుడు దర్శించాలి

**: బీజేపీ జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధు**



**బనగానపల్లె, మే 21 ప్రభాతవార్త :** మండలంలోని ఎర్రమల కొండల్లో వెలసిన ప్రసిద్ధి గాంచిన పవిత్ర క్షేత్రం శ్రీ యాగంటి ఉమామహేశ్వర స్వామి దేవస్థానాన్ని బీజేపీ జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దేవస్థాన అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, వేద పండితులచే ఆశీర్వచనం అందజేశారు. అనంతరం అభిరుచి మధు మాట్లాడుతూ, దక్షిణ కాశీగా పేరుగాంచిన యాగంటి క్షేత్రం సహజ సిద్ధంగా ఏర్పడిన గుహలు, నిరంతరం పెరుగుతున్న బసవయ్య విగ్రహం, నిత్యం ప్రవహించే జలధారలతో భక్తులను విశేషంగా ఆకట్టుకుంటోందని తెలిపారు. ఈ పవిత్ర క్షేత్రాన్ని ప్రతి భారతీయుడు జీవితంలో ఒక్కసారైనా దర్శించి, శ్రీ ఉమామహేశ్వర స్వామివారి ఆశీస్సులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి బచ్చు శరత్ చంద్రకుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు బెక్కెం నాగేశ్వర్ రెడ్డి, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడు నగరపాలకలో ఎల్ఆర్ఎస్ మేళా

**– ఎల్ఆర్ఎస్ పెండింగ్ ధరఖాస్తులకు ప్రత్యేక పరిష్కారం**

**కర్నూలు మున్సిపల్, మే 21, ప్రభాతవార్తః** నగర పరిధిలో అనాధికార లేఅవుట్‌లలో ప్లాట్లు కొనుగోలుచేసే ఎల్ఆర్ఎస్ (లెఅవుట్ రెగ్యులరైజేషన్‌స్కీమ్)కు ఇప్పటికే ధరకాస్తు చేసుకున్న ప్రజల కోసం శుక్రవారం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో ప్రత్యేక ఎల్ఆర్ఎస్ మేళా నిర్వహించనున్నారు. స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు అలాగే శనివారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు మేళా జరగనుంది. ఈమేళాలో ఎల్ఆర్ఎస్ ధరఖాస్తులకు సంబందించిన ధరఖాస్తు పత్రాలు, ఫీజు ఇంటిమేషన్ చెల్లింపులు, అప్రువల్ ప్రొసిడింగ్స్ తదితర అంశాలను పరిష్కరించేందుకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయనున్నారు. ఇప్పటికే ఎల్ఆర్ఎస్‌కు ధరఖాస్తు చేసుకొని ఫీజు చెల్లింపులు, లేదా అవసరమైనన పత్రాల సమర్పణలో పెండింగ్‌లో ఉన్న వారు ఈ అవకాశం ఎంతో ఉపయోగపడుతుంది, పట్టణ ప్రణాళిక అధికారులు కార్యదర్శులు, ఎల్‌టీపీలు, అందుబాటులో ఉండడంతో ధరఖాస్తు దారులు తమ సమస్యలను పరిష్కరించుకొని అప్రూవల్ ప్రొసిడింగ్స్ పొందవచ్చని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ ఆస్తులకు పూర్తి చట్టబద్దత కల్పించుకోవాలని అధికారులు కోరుతున్నారు.




# దివంగత చెరుకులపాడు నారాయణరెడ్డి ఆశయాలను ముందు తీసుకెళ్తా

**: పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి**

**వెల్దుర్తి,మే 21, ప్రభాతవార్త :** వెల్దుర్తి మండలం చెరుకులపాడు గ్రామంలో దివంగత నేత పత్తికొండ నియోజకవర్గ వైస్సార్సీపీ మాజీ ఇంచార్జి చెరుకులపాడు నారాయణరెడ్డి 9వ వర్ధంతిని నారాయణరెడ్డి సతీమణి పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి ఆధ్వర్యంలో వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి సందర్భంగా నిర్వహించారు. గ్రామంలోని ఘాట్ వద్ద పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ కుటుంబ సభ్యులతో కలిసి నివాళులు అర్పించారు. దివంగత చెరుకులపాడు నారాయణ రెడ్డి, అనుచరుడు సాంబశివుడు చిత్రపటాలకు వారి కుటుంబ సభ్యులతో కలిసి పూలమాలవేసి టెంకాయ కొట్టి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం చెరుకులపాడు నారాయణరెడ్డి, చెరువులపాడు శివారెడ్డి సమాధుల వద్ద టెంకాయ కొట్టి పూలమాలలు వేసి



నివాళులర్పించారు. మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి కాసేపు ఉద్వేగానికి లోనై కన్నీటి పర్యంతమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నారాయణరెడ్డి ఆశయానికి అనుగుణంగా నడుచుకుంటానన్నారు. మీ అందరి సహకారంతో మున్ముందు ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కంగాటి వాసంతమ్మ, భువనేశ్వరమ్మ, క్రిష్ణగిరి ఎంపీపీ కంగాటి వెంకటరామిరెడ్డి,వైకాపా యువ నాయకులు కంగాటి శివారెడ్డి, రామ్మోహన్ రెడ్డి, వంశీధర్ రెడ్డి,వైకాపా జిల్లా ఉపాధ్యక్షులు జిట్టా నాగేష్, నాయకులు శ్రీరంగడు, సూదేపల్లి శరభారెడ్డి, రాధాకృష్ణారెడ్డి, జొన్నగిరి రఘు, వెంకట రాముడు, మాధవరావు పోతుగల్లు వెంకటేశ్వర్లు, శ్రీనాథ్ రెడ్డి, రంగనాయకులు, కర్లకుంట మధుసూదన్ రెడ్డి, నారాయణ నాయక్, కంబలపాడు మహేశ్వర్ రెడ్డి, విక్రమసింహారెడ్డి, చక్రపాణి రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, ఆరిఫ్, సంజీవరెడ్డి, సీతారామయ్య, శేఖర్ చౌదరి, మల్లికార్జున్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బెల్టు మాఫియా.. సిండికేటు ..!?

**: పాలకులు, ఎక్సైజ్, పోలీసు అధికారుల కనుసన్నల్లో బెల్టు దందా..?**
**: బెల్టు మాఫియా పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసిన వైకాపా రాష్ట్ర కార్యదర్శి మహేందర్ రెడ్డి ..!**



ప్రభాతవార్త ప్రతినిధి ఆదోని ; డివిజన్ పరిధిలో బెల్టు మాఫియా సిండికేటు గా మారి పాలకులు,ఎక్సైజ్ అధికారులు ,పోలీసుల కనుసన్నల్లో నడుస్తుందని వైకాపా రాష్ట్ర కార్యదర్శి కామవరం మహేంద్ర రెడ్డి పేర్కొన్నారు. గతః వారం రోజులుగా ( పాలు కరువు ,మద్యం కొలువు .. బెల్టు నిర్వహిస్తే బెల్టు తీస్తాం .. బెల్టు తీయని ఎక్సైజ్ పోలీసులు ) అన్న శీర్షికణలూ ప్రభాతవార్త లో వెలువడిన విషయం పాఠకులకు విధితమే. బెల్టు షాపుల పట్ల కూటమి పాలకులు ,అధికారులు చూపిస్తున్న విశ్వాసానికి వైకాపా రాష్ట్ర కార్యదర్శి మహేంద్ర రెడ్డి స్పందించారు . ఈ మేరకు గురువారం ఓ ప్రకటనలో మహేంద్ర రెడ్డి తెలుపుతూ కర్నూలు జిల్లాలోని పశ్చిమ ప్రాంతమైన ఆదోని డివిజన్ ( ఆదోని ,ఆలూరు,మంత్రాలయం,పత్తికొండ ,ఆలూరు ) ప్రాంతంలో తాగడానికి కూటమి ప్రభుత్వంలో మంచినీళ్ల దొరకవు కానీ మద్యం మాత్రం ఏరులై పారుతుందన్నారు. ఈ కోణంలో బెల్టు దందా మాఫియాగా ఏర్పడి వందలకొద్దీ మద్యం దుకాణాలు పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చి బడి ,గుడి అంటూ తేడా లేకుండా విచ్చలవిడిగా ఉదయం 6 నుండే క్రయవిక్రయాలు జరుపుతూ బెల్టు నిర్వాహకుల తీరుతో మద్యం బాబులు మహిళలను ,పిల్లలకు ఇబ్బందులు పెడుతున్నారన్నారు. మద్యం నుండి వచ్చే మామూళ్ల మత్తులో అధికారులు ,ఎమ్మెల్యేలు నిద్రపోతున్నట్టు తెలిపారు .ఈ ప్రాంతంలో ప్రజలకోసం పనిచేసే ప్రభుత్వం ఆయా శాఖలు గాఢ నిద్రలో ఉన్నందుకే బెల్టు మాఫియా కోరలు తెంచుకుని పేదోడి రక్తం తాగుతుందన్నారు . లైసెన్సు మద్యం షాపుల్లో దొరకని బ్రాండ్లు సైతం బెల్టు షాపుల్లో విక్రయిస్తున్నారన్నారు .బెల్టు నిర్వహిస్తే బెల్టు తీస్తామని హెచ్చరించిన ముఖ్యమంత్రి ఎక్కడా అంటూ ప్రశ్నించారు .ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న బెల్టు షాపులను తక్షణమే మూయించాలని డిమాండ్ చేశారు .రాబోయే రోజుల్లో బెల్టు మాఫియాపై ప్రతిఘటించి ప్రతీ పల్లే నుంచి తిరగబడి ,పట్టణంలో ఉన్న మహిళలతో కలిసి ఎక్సైజ్ స్టేషన్ లు సైతం ముట్టడిస్తమని కూటమి ప్రభుత్వానికి హెచ్చరిస్తున్నామన్నారు .

# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో.. ఐదు మందికి మూడు రోజులు జైలు శిక్ష

**: పట్టణ సీఐ ఇంతియాజ్ భాష**

**డోన్ మే 21 ప్రభాతవార్త :** మద్యం తాగి వాహనాలు నడిపిన వారిపై కఠిన చర్యలు తీసుకోక తప్పదని పట్టణ సీఐ ఇంతియాజ్ భాష తెలిపారు గురువారం డోన్ స్పెషల్ జుడిషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు లో ఐదు మందికి మద్యం తాగిన కేసులో మూడు రోజులు జైలు శిక్ష విధించినట్లు సీఐ ఇంతియాజ్ బాషా తెలిపారు మూడు రోజులు పాటు శిక్ష పడిన వారిలో నల్లబోతుల గోపాల్ దాసరి దొడ్డి గ్రామం వెల్దుర్తి మండలం బోయ ఈశ్వర్ దాసరిగడ్డి గ్రామం వెల్దుర్తి మండలం బోయ మహేష్ దాసరి దొడ్డి గ్రామం వెల్దుర్తి మండలం




తెలుగు గోవిందు దాసరి దొడ్డి గ్రామం వెల్దుర్తి మండలం బోయ మధు డోన్ కొండపేట ఐదు మందికి మూడు రోజులు పాటు జడ్జిగారు శిక్ష విధించినట్లు ఆయన తెలిపారు అదేవిధంగా మద్యం సేవించి వాహనాలు నడపడం తీవ్రమైన నేరం అని ఇలాంటి చర్యలు వల్ల డ్రైవర్ ప్రాణాలతో పాటు అమాయక ప్రజల ప్రాణాలను కూడా ప్రమాదంలోకి నేడుతాయి ఎవరు మద్యం సేవించి వాహనం నడుపుతున్నట్లు గుర్తించిన వారిపై తక్షణమే కేసు నమోదు చేసి కోర్టు ముందు హాజర పరస్తామని హెచ్చరించారు

# ఇసుక రీచ్‌ల నిర్వహణ పారదర్శకంగా ఉండాలి

**; ఈర్లదిన్నె ఇసుక రీచ్, డీసిల్టేషన్ పాయింట్‌ను పరిశీలించిన మంత్రి కొల్లు రవీంద్ర**
**: ఇసుక సరఫరాలో అక్రమాలకు చెక్ పర్యావరణ నిబంధనలు పాటిస్తూ తవ్వకాలు**

**కర్నూలు, మే 21, ప్రభాతవార్త :** జిల్లాలో ఇసుక రీచ్‌ల నిర్వహణ పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా కొనసాగాలని రాష్ట్ర మైన్స్ అండ్ జియాలజీ, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అధికారులను ఆదేశించారు. గురువారం సి.బెలగల్ మండలం ఈర్లదిన్నె వద్ద ఉన్న ఇసుక రీచ్‌తో పాటు డీసిల్టేషన్ పాయింట్‌ను మంత్రి ఆకస్మికంగా తనిఖీ చేసి నిర్వహణ తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఇసుక నిల్వలు, బుకింగ్ ప్రక్రియ, రశీదుల జారీ విధానం తదితర అంశాలను మంత్రి కంటైనర్ కియోస్క్‌లోకి వెళ్లి స్వయంగా పరిశీలించి సంబంధిత అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. ఇసుక సరఫరాలో ఎటువంటి అక్రమాలు, అవకతవకలు చోటు చేసుకోకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పారదర్శక విధానంలో ఇసుక అందుబాటులో ఉండేలా చర్యలు కొనసాగించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. అనంతరం ఇసుక రీచ్‌లో డ్రెడ్జింగ్ ద్వారా జరుగుతున్న లోడింగ్, అన్‌లోడింగ్ ప్రక్రియను పరిశీలించిన మంత్రి కార్మికుల పనితీరు, భద్రతా చర్యలు, రవాణా విధానంపై ఆరా తీశారు. బోటులో ప్రయాణించి తుంగభద్ర నదిలో డ్రెడ్జింగ్ ద్వారా దాదాపు 15 అడుగుల లోతులో ఉన్న ఇసుకను వెలికితీసి దాని నాణ్యతను పరిశీలించారు. తీర ప్రాంతాలను పరిశీలిస్తూ డీసిల్టేషన్ పనుల పురోగతి, నది ప్రవాహ పరిస్థితులు, ఇసుక నిల్వల స్థితిగతులను పరిశీలించారు. ఇసుక తవ్వకాలు పర్యావరణానికి హాని కలగకుండా, నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాలు పాటిస్తూ ప్రభుత్వ నిబంధనలకు లోబడి నిర్వహించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని మంత్రి స్పష్టం చేశారు. ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, ఇసుక సరఫరాలో పారదర్శకతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. జిల్లా మైన్స్ అధికారి నాగిని రీచ్‌లో ఇసుక లభ్యత వివరాలను మంత్రికి వివరించారు. ఈ పర్యటనలో కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, జిల్లా తెలుగు దేశం పార్టీ అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ, తహసీల్దార్ వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో.. నూతన ఆటోక్లేవ్ మిషన్



**కర్నూల్ హాస్పిటల్ మే 21 ప్రభాతవార్త** కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని క్యాత్ ల్యాబ్ విభాగంలో నూతనంగా ఏర్పాటు చేసిన అత్యాధునిక ఆటోక్లేవ్ మిషన్‌ను ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. వెంకటేశ్వర్లు గురువారం ప్రారంభించారు. ఈ మిషన్‌ను ఆసుపత్రి అభివృద్ధి నిధుల ద్వారా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్యాత్ ల్యాబ్‌లో ఉపయోగించే వైద్య పరికరాలు, దుస్తులను అధిక పీడన ఆవిరితో పూర్తిగా క్రిమిరహితం చేసే సామర్థ్యం ఈ మిషన్‌కు ఉందన్నారు. ఆపరేషన్ల సమయంలో రోగులకు ఇన్ఫెక్షన్లు సోకకుండా నివారించడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. రోగులకు మరింత సురక్షితమైన, నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు ఈ మిషన్ ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆర్‌ఎంఓ డాక్టర్ వెంకటరమణ, డాక్టర్ శివబాల, డాక్టర్ ప్రశాంత్, డాక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి, డాక్టర్ రవికిరణ్, డాక్టర్ రాజ్ కుమార్, డాక్టర్ బిందు తదితరులు పాల్గొన్నారు.

# దళితులపై జరుగుతున్న దాడులకు నిరసిస్తూ...



**కర్నూలు అర్బన్ మే 21 ప్రభాతవార్త :** వైసీపీ ప్రభుత్వం లో డాక్టర్ సుధాకర్, మరియు ఎమ్మెల్సీ అనతబాబు డ్రైవర్ సుబ్రమణ్యం పై హత్యలు, దళితులపై జరుగుతున్న దాడులకు నిరసిస్తూ కల్లూరు అర్బన్ 33వ వార్డ్ పాత కల్లూరు ఎన్టీఆర్ విగ్రహం నుండి ఇందిరమ్మ కట్ట వరకు ర్యాలీతో కొవ్వొత్తుల ప్రదర్శన చేపట్టిన ప్యాణ్య నియోజకవర్గం శాసన సభ్యురాలు, టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షురాలు గౌరు చరిత రెడ్డి ఈ కార్యక్రమంలో ఏపీ విశ్వ బ్రాహ్మణ కార్పోరేషన్ చైర్మన్ కే పార్వతమ్మ,కల్లూరు అర్బన్ కన్వీనర్ పెరుగు పురుషోత్తం రెడ్డి, ఏపీ ఉప్పర కార్పొరేషన్ డైరెక్టర్ రామ గిడ్డయ్య, ముస్లిం మైనారిటీ అధ్యక్షుడు ఎస్ ఫిరోజ్, ప్రభాకర్ యాదవ్, బ్రాహ్మణ పల్లె నాగిరెడ్డి, మాజీ సింగిల్ విండో ప్రెసిడెంట్ ఎన్వీ రామకృష్ణ, కాసాని మహేష్ గౌడ్, పియు మాదన్న, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపోగు వెంకట స్వామి, పవన్, పర్ల సింగిల్ విండో ప్రెసిడెంట్ శేఖర్, మరియు తదితరులు పాల్గొన్నారు

# చింతచెట్టుపడి వ్యక్తి మృతి

**కొలిమిగుండ్ల, మే 21, ప్రభాతవార్తః** కొలిమిగుండ్ల మండల పరిధలోని ఎ ర్రగుడి గ్రామానికి చెందిన కొండన ్న కుమారుడు సుబ్బరాయుడు (55) బుధవారం సాయంత్రం ఎర్రగుడి గ్రామంలోని వనం మణి పొలంలో ఉన్న చింతచెట్టు కింద ఉండగా విపరీతమైన గాలివీచి చింతచెట్టుకింద ఉన్న బాల సుబ్బరాయుడుపై పడగా ప్రాణాలతో వున్న సుబ్బరాయుడును జమ్ములమడుగు ఆసుపత్రికి తీసుకెళ్తుండగా మార్గమధ్యతో చనిపోయినట్లు మృతుని కుమార్తె బండి నాగలక్ష్మీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసినట్లు కొలిమిగుండ్ల ఇన్‌స్పెక్టర్ అఫ్ పోలీసులు తెలిపారు.

